నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,18 సెప్టెంబర్ 2024

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాలను ప్రారంభించిన కొండబాబు

కాకినాడ, మేజర్న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకము ద్వారా నూతనంగా నిర్మించిన 17 గృహాలను శాసనసభ్యులు వనమాడి కొండబాబు మంగళవారం పర్లోవపేట పూలే కాలనీ నందు గృహ లబ్ధిదారులు చేత కొబ్బరికాయ కొట్టి గృహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రతి పేదవాడు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఆశయంతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్ బిఎల్సి) ద్వారా పర్లవపేట పూలే కాలనీ నందు 20 గృహాలు మంజూరు కాగా నేడు 17 గృహాలకు గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ అధికారులు ప్రాజెక్టు డైరెక్టర్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, డిఈ సత్యనారాయణ రెడ్డి, ఏఈ రమణారెడ్డి, విగ్నేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మల సునీత రమేష్, మల్లిపూడు వీరు, తుమ్మల కొండలరావు, ఓమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- ప్రజలందరూ భాగస్వాములు కావాలి
- కమిషనర్ భావన
- కాకినాడ జిల్లాలో ప్రారంభమైన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు
- నగరంలో విద్యార్థుల మానవహారం..
- పాల్గొన్న జిల్లా స్థాయి అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు

కాకినాడ, మేజర్న్యూస్ : స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని, కాకినాడ నగరాన్ని క్లీన్డ్ సిటీగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అది అందరి బాధ్యత అని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరిసరాపరిశుభ్రతతోనే ఆరోగ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ముఖ్యంగా కాకినాడ ప్రజలు పారిశుధ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా దోమల నివారణ చేపట్టాలని,ఇళ్లదగ్గర చెత్తలేకుండా చూసుకోవాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం స్థానిక కొండయ్యపాలెంఫ్లైఓవర్ సమీపంలో ఏర్పాటు చేసిన మానవహారం, పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాలను కమిషనర్ భావన ప్రారంభించారు. ఈసందర్భంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ మంగళవారం నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛతా కీ భాగీధారీ, సంపూర్ణ స్వచ్ఛతా సేవ, స్వచ్ఛతా సివీర్ ఇలా మూడు విభాగాలుగా నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో వివిధ కార్యక్రమాలను నిర్వహించి కాకినాడ నగరాన్ని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. మొదటి థీమ్ స్వచ్ఛతా కీ భాగీధారీలో ప్రజలకు పూర్తిగా పారిశుధ్య నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడంతో పాటు, శానిటేషన్ మెరుగుపరిచినగరాన్నిపరిశుభ్రంగా ఉంచుతామన్నారు. రెండో థీమ్ సంపూర్ణ స్వచ్ఛతా సేవలో భాగంగా ఎక్కడైతే చెత్త పేరుకుపోయిందో అలాంటి బ్లాక్స్పాట్,గార్బేజ్ ప్రాంతాలను సంపూర్ణంగా శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే సఫాయి కార్మికుల ఆర్యోగ్యానికి పెద్దపీటవేస్తూ వైద్యపరీక్షలు నిర్వహించడం, బాగా పనిచేసేవారిని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం విద్యార్థినీవిద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, నగర ప్రజలు నగరాన్ని స్వచ్ఛంగా ఉంచుతామని, తాము నివసించే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. సెల్ఫీలు, సిగ్నేచర్లు చేశారు. విద్యార్థినీవిద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు ఇలా అందరూ భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ టీకే సుధాకర్, ఎస్ఈ సత్యకుమారి, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్ పాల్గొన్నారు.

దాతల సహకారంతో భోజనశాల నిర్మాణం

- హెచ్ఎం సాయిరామ్

అంబాజీపేట, మేజర్ న్యూస్ : దాతల సహకారంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం భోజనశాలను నిర్మిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడలి సాయిరామ్ తెలిపారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ముత్యాల సాయిరామ్ సోదరులు భోజనశాల నిర్మాణానికి రూ.1. 50 లక్షలు నగదు రూపంలో పాఠశాల ప్రధానోపాధ్యాయునకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సాయిరామ్ మాట్లాడుతూ రెండు వేల అడుగుల విస్తీర్ణం కలిగిన స్థలంలో భోజనశాల నిర్మించేందుకు సుమారు రూ.6 లక్షలు ఖర్చవుతుందన్నారు. ఇప్పటివరకు పూర్వ విద్యార్థులు, దాతలు రూ. 4 లక్షల రూపాయలు అందించారన్నారు. వడ్లమాని గోపాలకృష్ణ రూ.1 లక్ష, వడ్లమాని లక్ష్మీప్రసాద్ రూ. 50 వేలు, పాఠశాల అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ లు కామిశెట్టి మధుబాబు, అరిగెల రామతులసి లు రూ.1 లక్ష అందించినట్లు హెచ్.ఎం. తెలిపారు. మిగిలిన మొత్తంను అందించేందుకు పలువురు దాతలు సముకుత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ గణపతి వీర రాఘవులు, సొసైటీ సీఈవో కుంపట్ల అయ్యప్ప నాయుడు,పిఎంసి చైర్మన్ పితాని త్రిమూర్తులు, మాజీ చైర్మన్ కామిశెట్టి మధుబాబు, నాయకులు రవణం రాము,ముత్యాల బాబు, వీరా సతీష్, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ వెన్నపు సత్యనారాయణ, ఉపాధ్యాయులు బెహరా మూర్తి పాల్గొన్నారు.

పరిశుభ్రమైన సమాజం మనందరి బాధ్యత

- ఎంపీడీవో నాతి బుజ్జి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : పరిశుభ్రమైన సమాజం కోసం అందరము సమిష్టిగా ముందడుగు వేయాలని ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని 17 గ్రామాల్లో స్వచ్ఛభారత్ పై పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు సచివాలయ, వైద్య సిబ్బంది మానవహారాలు నిర్ణయించి పరిశుభ్రమైన సమాజంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ నాతి బుజ్జి మాట్లాడుతూ పరిశుభ్రతను పెంపొందించడానికి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సంరక్షణ చర్యలు చేపట్టారు. 'భావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత' పై ప్రతిజ్ఞ చేశారు.

స్వచ్ఛతా హి సేవ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన పరిశుభ్రతకు సంబందించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమలలో భాగంగా బొబ్బర్లంక, ఆత్రేయపురం గ్రామాల్లో సర్ప ంచులు, గెడ్డం సుధా, నరలా శెట్టి సుబ్బలక్ష్మి, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ నాతి బుజ్జి, ఈవోపీఆర్డి డి.శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు యు.చంద్రశేఖర్, షేక్ షమీర్ వల్లీ, వి.హనుమ తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

'గురుకులం' బాధ్యులపై చట్టపరమైన చర్యలకు డిమాండ్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఏపీఆర్ (బాలికల) జూనియర్ కళాశాలలో గిరిజన విద్యార్థులతో వందల గుంజీలు తీయించి, వారు అస్వస్థతకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు బాలు అక్కిస డిమాండ్ చేశారు.

గిరిజన బాలికలు అస్వస్థత గురై నడవలేని పరిస్థితుల్లో రంపచోడవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో జాయిన్ అయిన ఆదివాసీ విద్యార్థులను మంగళవారం ఆయన పరామర్శించారు. 16వ తేదీన విద్యార్థులు హాస్పిటల్ జాయిన్ అయినా 17వ తేదీన డ్యూటీ డాక్టర్ ఎంఎల్సి రిపోర్టు చేయలేదన్నారు. ఈ విషయంపై ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్తో మాట్లాడి ఎమ్మెల్సీ రిపోర్టు చేయవలసిందిగా ఆదేశించారు. విజిలెన్స్ అండ్ మౌంటెన్ కమిటీ సభ్యులు బాలు అక్కిస ఈ సందర్భంగా మాట్లాడుతూ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్తోపాటు బాధ్యులపై ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ చట్టంతో పాటు పిల్లల్ని వేధించడం పై సంబంధించిన సెక్షన్ల ప్రకారంగా ఎఫ్ఆర్ఐ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సభ్యులు, మాజీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్రప్రదేశ్ బాలు అక్కస డిమాండ్ చేశారు.

జెఎన్టీయుకెలో 'స్వచ్ఛతా హి సేవ-2024'

కాకినాడ,మేజర్న్యూస్ : జెఎన్టియుకె ప్రాంగణంలో ది.17.09.2024 మంగళవారం సాయంత్రం జెఎన్టియుకె ఎన్ఎస్ఎస్ సెల్ మరియు యుసిఇకె ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా స్వచ్ఛతా హి సేవ (ఎస్హెచ్ఎస్)-2024 పేరుతో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా యూనివర్శిటీ మెయిన్ గేట్ వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ భారత్కు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్జి.మురళీకృష్ణ విచ్చేయగా అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ర్యాక్ సిరామిక్స్ సిఎండి నీరజ్లు పాల్గొన్నారు. కార్యక్రమానికి జెఎన్టియుకె ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్కుమార్ అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్జి.మురళీకృష్ణ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మన దేశాన్ని స్వచ్ఛ భారత్-ఆరోగ్యకరమైన భారతదేశంగా తీర్చుదిద్దుకోవాలన్నారు. మన పరిసరాలు బాగుంటే మనం బాగుంటామని, పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతీ ఒక్కరు నడుం బిగించాలన్నారు. స్వచ్ఛ భారత్ను స్ఫూర్తిగా తీసుకుని యూనివర్శిటీలో వ్యర్థాల నుండి పలు ఆకృతులను రూపొందించేలా ర్యాక్ సిరామిక్స్ వారి సహకారంతో వేస్ట్టువెల్త్ కాన్సెప్ట్ను ప్రారంభించనున్నామన్నారు. రెక్టార్ ప్రొ.కెవి.రమణ మాట్లాడుతూ ప్లాస్టిక్ను విరివిగా వాడుతుండటం వలన ఇటీవల రాష్ట్రంలోని పలు నగరాలను వరద ముంచెత్తిందన్నారు. యూనివర్శిటీ క్యాంపస్, హాస్టళ్లను, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రానున్న తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలన్నారు. ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు మనం మారినపుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతీ విద్యార్థి మొత్తంగా 3కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలను పోగు చేయాలన్నారు. ర్యాక్ సిరామిక్స్ సిఎండి నీరజ్ మాట్లాడుతూ సమాజంలో వ్యర్థాలు పేరుకుపోవడానికి మనుషులే కారణమని, కనుక మనమే ఆ వ్యర్థాలను నిరోధించాలన్నారు. మన మనస్సు శుభ్రంగా ఉంటే పరిసరాలు మరింత పరిశ్రుభంగా ఉంటాయన్నారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్కుమార్ మాట్లాడుతూ కేంద్ర యువజన శాఖా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ది.14.09.2024 నుండి ది.01.10.2024 వరకు స్వచ్ఛతా హి సేవ (ఎస్హెచ్ఎస్)-2024 పేరుతో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వభావ స్వచ్ఛత-సంస్కార స్వచ్ఛత అనే నినాదంతో విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేసి ప్లాస్టిక్ బాటిళ్లను, వ్యర్థాలను, కవర్లను ఏరి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.రమణాజీ, డా.పి.వీరలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

- రేషన్ కిట్లు పంపిణీ చేసిన నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ బుర్ర కృష్ణంరాజు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : ప్రధాని మోడీ జన్మదినం పురస్కరించుకుని పిఠాపురం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ బుర్ర కృష్ణంరాజు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు వెయ్యి మంది బిజెపి కండువాలు కప్పుకున్నారు. భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న మన ప్రియతమ భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా గొల్లప్రోలు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పిఠాపురం అసెంబ్లీ కన్వీనర్ బుర్రా కృష్ణంరాజు చేతుల మీదగా ఆశా వర్కర్లకు పిపియి కిట్లు, వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు డ్రై రేషన్ కిట్లు, బడి పిల్లలకు బిస్కెట్లు, యాక్టివ్ కార్యకర్తలకు హాట్ క్యారేజ్ బాక్సులు, ప్రశంస పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ మన ప్రియతమ నేత దేశ ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా... జాతిపిత మహాత్మా గాంధీ జన్మదినం అక్టోబర్ 2 వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, 5000 మొక్కలు నాటడం, బ్లడ్ క్యాంప్స్, హెల్త్ క్యాంప్స్ నిర్వహించడం, స్కూల్లో హాస్పటల్లో పరిశుభ్రతపై దృష్టి పెట్టడం, ఖాదీ వస్తువులు కొనడం, మరెన్నో సేవా కార్యక్రమాలు పిఠాపురం నియోజకవర్గంలో జరుపుతామని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి 50 వేల కోట్లు, వరద బాధితులకు 1600 కోట్లు ప్రకటించినందుకు మోదీని భారత బిడ్డ గానే కాదు తెలుగు ముద్దుబిడ్డగా ఆంధ్ర ప్రజలు కొనియాడుతున్నారని తెలియజేశారు. బీజేపీ నాయకులు గుండ్రు శీను మాట్లాడుతూ మోడీ మీద విశ్వాసం మరింత పెరిగిందని ఆయన పుట్టినరోజు సందర్భంగా వెయ్యి మందిని సభ్యులు పైగా బిజెపి సభ్యత్వం తీసుకోవడం దీనికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన ఆరోగ్యం మనచేతులో.. దాసరి వెంకటేశ్వరరావు

ఎటపాక, మేజర్న్యూస్ : మన ఆరోగ్యం మన చేతులోనే ఉంటుంది అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గుండాల గ్రామ పంచాయతీ కార్యదర్శి దాసరి వెంకటేశ్వరరావు అన్నారు. అల్లూరి ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీలో గల గుండాల కాలనీ గ్రామంలో స్వచ్ఛత హిసేవ కార్యక్రమాన్ని గుండాల గ్రామ పంచాయతీ కార్యదర్శి దాసరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు,వైద్య శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహించి, గ్రామ పంచాయతీ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి వెంకటేశ్వరావు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతిలోనే ఉందని, పరిసరాలను పరిశుభ్రతంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంటుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటామని, వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాలను పరిశుభ్రత అంత ముఖ్యం అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిశుభ్రత, కాలుష్య రహిత సమాజం కొరకు, మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. ప్రస్తుతం వరదల నేపథ్యంలో మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేయవలసిన పరిస్థితి నెలకొందనీ, ఆ దిశగా ప్రతి ఒక్కరు తమ చుట్టూ ప్రక్కల ప్రాంతాలను పరిశుభ్రం చేస్తూ మన ఆరోగ్యమే మనమే కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల టిడిపి నాయకులు, ఏఎన్ఎం లు, ఆరోగ్య కార్యకర్తలు, శానిటరీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విషయ పరిజ్ఞానంపై ఉపాధ్యాయులకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలి

అంబాజీపేట, మేజర్ న్యూస్ : పాఠశాల సముదాయ సమావేశాలను సద్వినియోగం చేసుకుని విషయ పరిజ్ఞానంపై ఉపాధ్యాయులకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మధుసూధనరావు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో హెచ్ఎం కడలి సాయిరామ్ అధ్యక్షతన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూధనరావు మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ప్రాథమిక పాఠశాల స్థాయిలో 2024-25 విద్యా సంవత్సరానికి ఉపాధ్యాయులకు పాఠశాల సముదాయ సమావేశాలను నిర్వహించాలని రాష్ట్ర సమగ్ర శిక్షా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. తెలుగు, గణిత, బయోలాజికల్ సైన్ ఉపాధ్యాయులకు తొలిరోజు సబ్జెక్టు కాంప్లెక్స్ సమావేశాలు జరిగాయన్నారు. అనంతరం తరళ్, విద్యా ప్రవేశ్, షిప్టు చాట్, టీచ్ టూల్స్పై అవగాహన కల్పించారు. అనంతరం పీఎంలో భాగంగా నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. సమావేశంలో సీఎంఓ బీ.వీ. సుబ్రహ్మణ్యం, ఎంఈఓ1.2లు కాంద్రేగుల వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు నగర పంచాయతీకి వీధిలైట్లు మంజూరు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ నాయకుల కృషితో గొల్లప్రోలు నగర పంచాయతీకి వీధిలైట్లు మంజూరయ్యాయి. నగర పంచాయతీ పరిధిలో గడచిన కొన్ని నెలలుగా వీధిలైట్లు నిర్వీర్యం కావడంతో అంధకారంతో ప్రజలు తీవ్రెక్కట్లకు గురవుతున్న విషయం తెలిసిందే. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలైన సూరంపేట, జగనన్న కాలనీ,అరుంధతి పేట, పాపయ్య చావిడి వీధి , ఈబీసీ కాలనీ, గాంధీనగర్, దేవీ నగరం లాంటి ప్రాంతాలలో ప్రజలు ఇటీవల ముంపు బారిన పడి లైట్ లేక నరకయాతన అనుభవించిన విషయం అందరికీ తెలిసిందే.

ఈ నేపథ్యంలో వీధిలైట్లు ఏర్పాటుకు జనసేన పార్టీ నాయకులు కడారి తమ్మయ్య నాయుడు, బస్సా చిట్టిబాబు తదితరులు విశేషంగా కృషి చేశారు. పట్టణ పరిధిలో అన్ని వీధుల్లో తక్కువ ధరకే నాణ్యమైన ఎల్ఈడి లైట్లు ఏర్పాటుకు అధికారుల ద్వారా చర్యలు చేపట్టారు. గతంలో నాసిరకం ఎల్ఈడీ లైట్లు అధిక ధరకు కొనుగోలు చేసినట్లు చూపించి ప్రజాధనాన్ని పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది. అయితే జనసైనికులు ప్రస్తుతం నాణ్యతతో కూడిన లైట్లు తక్కువ ధరకు కొనుగోలు చేయించి నగర పంచాయతీకి ఖర్చులు తగ్గేలా చేశారు. గొల్లప్రోలు పట్టణానికి నాణ్యమైన ఎల్ఈడీ లైట్లు ఏర్పాట్లు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నగర పంచాయతీ కమిషనర్ రవి కుమార్ లైట్లు పరిశీలించి నాణ్యతగా ఉన్నాయంటూ కితాబిచ్చారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు పట్టణానికి లైట్లు రావడానికి విశేషంగా కృషి చేసిన జనసైనికులను ఆయన అభినందించారు.

వరద బాధితుల సహాయార్థం ఎస్ఆర్ఎంటి జెఎండీ రూ.25 లక్షలు అందజేత

కాకినాడ, మేజర్న్యూస్ : భారీ వర్షాలు, వరదల కారణంగా నిరాశ్రయులైన బాధితుల సహాయార్థం కాకినాడ శ్రీరామదాసు మోటార్ ట్రాన్స్ పోర్ట్ లిమిటెడ్ జేఎండీ కంటిపూడి జయ మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కి రూ.25 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..శ్రీరామదాసు మోటార్ ట్రాన్స్ పోర్ట్ లిమిటెడ్ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.

ఓ బొజ్జగపయ్య....అందుకొవయ్య..

– ఇరువది అయిదురకాల పలహారాలు

అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఓ బొజ్జగపయ్య అందుకోవయ్య అంటూ భక్తులు ఇరువది అయిదు రకాల పలహారాలు సమర్పించారు. స్తానిక సత్యసాయి నగర్‌లో వేంచేసియున్న శ్రీ బాలగణపతి స్వామివారికి గణపతి నవరాత్రుల పురస్కరించుకొని మహిళలు ప్రత్యేకపూజలు నిర్వహించి ఇరువది అయిదు రకాల పలహారాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. అలాగే సత్యసాయి అభివృద్ధి కమిటి చే ఏర్పాటు చేసిన ఇందుపల్లి కి చెందిన శ్రీ రామాంజనేయ డ్యాన్స్ గ్రూప్ మాస్టర్ నాగిరెడ్డి దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో చిన్నారుచే నిర్వహించిన కూచిపూడి నృత్యం అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి సమర్పించిన పలహారాలను భక్తులకు అందచేసారు.

జత్వానీ కేసులో సూత్రధారి, పాత్రధారి జగన్ రెడ్డి

– టీడీపీ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి

అమలాపురం, మేజర్ న్యూస్ : సాక్షి పత్రిలో మహిళలను కించపరుస్తూ నీచపు రాతలను ఖండిస్తు ఇదేనా మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా జగన్ రెడ్డీ అని విజయలక్ష్మి ప్రశ్నించారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సాక్షి పత్రికలో మహిళలను కించపరుస్తూ వార్తలు రాయడం దుర్మార్గం అని, మహిళాభ్యుదయం, మహిళా సంక్షేమం, మహిళా భద్రత అంటూ గడిచిన ఐదేళ్లు ప్రచారార్భాటాలు చేసిన జగన్మోహన్ రెడ్డి సొంత పత్రికలో మహిళను తీవ్రంగా అవమానిస్తూ తన నైజాన్ని బయటపెట్టుకున్నాడని, జత్వానీకి జరిగిన అన్యాయంపై దేశవ్యాప్తంగా మద్దతు తెలుపుతుంటే జగన్ రెడ్డి మాత్రం దోషులను కాపాడేందుకు సాక్షిలో దిగజారుడు రాతలు రాయిస్తు రాక్షస ఆనందం పొందుతు మహిళలను అగౌరవపరిచేలా సాక్షిలో వార్తలు రాయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి సాక్షి పత్రికకు చైర్ పర్సన్‌గా ఉండి సాటి మహిళలను అవమానించడం సిగ్గుచేటు అని తీవ్రంగా హెచ్చరించారు. నా అక్క నా చెల్లి అని చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ నుంచే జత్వాని కేసు స్కెచ్ వేసాడని తెలిపారు. జత్వానీ కేసులో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారంటూ జగన్ రెడ్డి విషప్రచారం చేయడం అమానుషం అని, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా గడిచిన ఐదేళ్లలో మొత్తం పోలీస్ వ్యవస్థనే భ్రష్టుపట్టించింది నువ్వు కాదా జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. జత్వానీ కేసులో తాడేపల్లి ప్యాలెస్‌లోనే స్క్రిప్ట్ రాసింది వాస్తవం కాదా

అంత పెద్ద సార్ చెప్పారని ఎఫ్ఐఆర్ నమోదైన గంటలోనే జత్వానీని అరెస్ట్ చేయడానికి ముంబై ఫ్లైట్ ఎక్కానని సస్పెండైన విశాల్ గున్నీ లిఖితపూర్వకంగా ఇచ్చిన వివరణపై ఏం చెబుతావ్ జగన్ రెడ్డీ అని ప్రశ్నించారు. జత్వానీని అరెస్ట్ చేయడానికి వెళ్లేందుకు కనీసం డీజీపీ అనుమతి కూడా తీసుకోకుండా ముంబై వెళ్లడం దేనికి సంకేతం జగన్ రెడ్డి అని జత్వానీ వ్యవహారంలో పెద్దల ఆదేశాలతోనే ఐపీఎస్‌లు ముగ్గురూ నిబంధనలకు పాతరేసింది వాస్తవం కాదా అన్నారు.

జత్వానీ ఆమె తప్పు చేసినట్టు ఆధారాలు లేవు కానీ అయినప్పటికీ కేసు పెట్టడానికి ముందే ముంబై టికెట్ బుక్ చేసుకున్నది వాస్తవం కాదా అని నిలదీశారు. పారిశ్రామికవేత్తను కాపాడేందుకు ఆమెపై ఏపీలో కేసు పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడింది ఎవరు జగన్ రెడ్డీ అని ప్రశ్నించారు.ఒక మహిళను గదిలో నిర్బంధించి వేధించి, హింసించారు. తనకు జరిగిన ఘోరంపై తల్లితో కలిసి జెత్వానీ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన ఆ ముగ్గురు ఐపీఎస్ లపై ఎన్డీఏ ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేస్తే నీకు కక్షలా అనిపిస్తోందా జగన్ రెడ్డీ, నువ్వా మహిళల గురించి మాట్లాడేది అంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా మహిళల పట్ల మీరు మీ పార్టీ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి లేకపోతే తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు, బీజేపీ మహిళా మోర్చా మహిళలు బుద్ధి చెబుతారని తీవ్రంగా హెచ్చరించారు.

మీడియా కో ఆర్డినేటర్ పూర్ణిమ మాట్లాడుతూ ముం బయ్ పారిశ్రామికవేత్త జిందాల్‌ను కాపాడటానికి తాడేపల్లి ప్యాలస్‌లోనే ప్రణాళిక వేసి జెత్వానీని చిత్రహింసలు పెట్టి మళ్లీ సాక్షి పత్రికలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, మహిళలను కించపరిచే విధంగా తప్పుడు రాతలు వ్రాయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ మక్కిరెడ్డి పూర్ణిమ, జనసేన డాక్టర్ సెల్ స్టేట్ సెక్రటరీ నాగ మానస, అమలాపురం నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు గెల్లా మీనా కుమారి,నారి శక్తి స్టేట్ కన్వీనర్ చిట్టూరి రాజేశ్వరి, మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ మోకా ఆదిలక్ష్మి, జిల్లా యువ మోర్చా ఉపాఅధ్యక్షురాలు జగతా శాంతి, అడ్వకెట్ చెట్ల మంగతయారు, వార్డ్ మెంబెర్ తిక్క సరస్వతి, వార్డ్ మెంబెర్ కర్రీ లక్ష్మి దుర్గ, గుమ్మడి నాగమణి, గెద్దాడ సత్యవాణి, అప్పారి సుశీల తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వేదిక ద్వారా సమస్యలు పరిష్కారం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ప్రజా వేదిక ద్వారా క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కారం అవుతాయని టిడిపి రంపచోడవరం మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ రంపచోడవరం మండలంలో తామరపల్లి పంచాయితీ నూనెపల్లి గ్రామంలో హౌసింగ్, క్షేత్రస్థాయి సమస్యల కొరకు ప్రజా వేదిక ఏర్పాటు చేసుకోవడం జరిగింది. హౌసింగ్, రోడ్లు, స్కూల్ ప్రహరీ తదితర సమస్యల గురించి చర్చించి లబ్ధిదారుల ఆన్లైన్ సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి ఎన్డీఏ కూటమి ప్రజా సమస్యలు ప్రజల వద్దనే పరిష్కరించే దానికి ముందు ఉంటుందని కారం సురేష్ బాబు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డి.డి. ప్రసాద్, వీక నాగన్న దొర, తెల్లం భద్రం, కూర శ్రీరాములు, హౌసింగ్ రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు పారిశుధ్యం, పరిశుభ్రత పాటించాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ప్రజలు పారిశుధ్యం, పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ కట్ట సింహాచలం అన్నారు. సబ్ కలెక్టర్ కల్పశ్రీ ఆధ్వర్యంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య అధ్యక్షతన భారీ మానవ హారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశుధ్యము ఇతర పరిశుభ్రత కార్యక్రమాల గురించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగా బొజ్జయ్య ఆధ్వర్యం లో పారిశుధ్య కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, వైస్ ఎంపీపీ పండా కుమారి, ఎంపీటీసీ ఉల వల లక్ష్మి, ఎంపీడీవో హరికృష్ణ, డిఎల్‌పిఓ చిన్నబ్బులు, డిఎల్‌డివో కోటేశ్వరరావు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

శరభవరంలో పీఎం ఆవాజ్ యోజన గృహాలు ప్రారంభం

రాజవొమ్మంగి,మేజర్ న్యూస్: మండలంలోని శరభవరం గ్రామంలో ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకంలో నిర్మాణం పూర్తయిన గృహాలను ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ లోతా రామలక్ష్మి ప్రారంభించారు. 2021లో పీఎం ఏ వైలో మండలానికి చెంది 276 మంది గిరిజనులకు గృహాలు మంజూరు కాగా ఒక్కొక్క గృహానికి రూ రూ 1,80,000 మంజూరు అయినట్లు హౌసింగ్ ఏఈ వెంకట్ రాజు తెలిపారు. వీటిలో ఇప్పటివరకు 47 గృహాలు నిర్మాణం పూర్తి కాగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని త్వరలో పూర్తి చేయునున్నట్లు హౌసింగ్ ఏఈ తెలిపారు. నిర్మాణం పూర్తైనముర్ల రామలక్ష్మి ఇంటికి రెబ్బన్ కత్తిరించి గృహప్రవేశం చేశారు. కూటమి నాయకులు లోతా లక్ష్మణరావు, బీజేపీ ప్రెసిడెంట్ తాము సూరిబాబు, సెక్రటరీ కిషోర్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీను,చందు ఉన్నారు.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా పరిషత్, పంచాయతీ, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల నిర్వహణ, విజయవంతంపై చర్చించారు.ఈ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా –2024 గోడపత్రికను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు మూడు అంశాలపై స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛతా భాగిదారి కింద గ్రామాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య అంశాలపై గ్రామ సభలు నిర్వహించడం, విద్యార్థులతో ర్యాలీలు, క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించాలన్నారు. అదేవిధంగా సంపూర్ణ స్వచ్ఛతా కార్యక్రమం కింద గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావడం, నూతనంగా నిర్మించిన సంపద సృష్టి కేంద్రాలను ప్రారంభోత్సవాలు నిర్వహించడం, గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సఫాయి మిత్ర సురక్ష కార్యక్రమం కింద గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సత్కరించడం, శానిటేషన్ కిట్స్ పంపిణీ, మహిళలకు వైద్య శిబిరాలు నిర్వహించడంవంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జెడ్పీ సీఈవో పీ.నారాయణమూర్తి, డీఎంహెచ్ఓ డా జే.నరసింహ నాయక్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కరప గ్రామపంచాయతీలో స్వచ్ఛత హీ సేవ

కరప, మేజర్ న్యూస్ : స్వచ్ఛత హీ సేవలో భాగంగా మంగళవారం కరప గ్రామపంచాయతీలో సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, కార్యదర్శి సునీల్ కుమార్ తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. తొలుత పంచాయతీ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేశారు. వారానికి రెండు గంటలు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నేత డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలని పూర్తిగా నివారించే దశలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రైనేజీల్లో చెత్త వేయరాదని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. తద్వారా అందరి ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు దేవు వెంకన్న, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంతకుమారి, శ్రీనివాసరావు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, తెలుగుదేశం మండల మహిళా అధ్యక్షురాలు కోన వెంకటలక్ష్మి, వార్డు మెంబర్లు వెంకన్న, సత్యవతి, నర్సింగ్ సిబ్బంది సాదే ఉషారాణి, గుబ్బల విజయ, ఆశ కార్యకర్తలు వెంకటలక్ష్మి, కేత శ్రీరామ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కరప హైస్కూల్‌లో నులిపురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా ఏలేశ్వరం మండలం ఎర్రవరం శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలు చేసుకోవడం ఆనందదాయకమని భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు అన్నారు. మంగళవారం మోడీ 75 జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నేను మాట్లాడుతూ మాట్లాడుతూ బాల్యం నుంచి దేశానికి చేసిన సేవలను జ్ఞాపకాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గూర్చి అన్నెంపున్నెం ఎరగని పసి చిన్నారి హృదయాలతో నెమరు వేసుకుంటూ తెలియజేసి పిల్లలకు బిస్కెట్లు చాక్లెట్లు పంచిపెట్టారు.10 సంవత్సరాల క్రితం మోడీ ప్రభుత్వం రాకముందు మన దేశం పదో స్థానంలో ఉండేది నేడు ఐదో సాధించారన్నారు. రేపు మూడో స్థానానికి రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రూరల్ మండలం అధ్యక్షుడు కూరాకుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి బండారు సూరిబాబు మండల ఉపాధ్యక్షులు గొడుగు నల్లబ్బాయి, పతివాడ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రధాన సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట రాఘవరావు, బీశెట్టి పరదేశి తోట వీర మహేశ్వరరావు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో అందిన అర్జీల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. డీఆర్వో డా.డి.తిప్పేనాయక్, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, సీపీవో పీ.త్రినాథ్, జెడ్పీ సీఈవో పి.నారాయణ మూర్తిలతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరిం చారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశిం చారు. రెవిన్యూ, పింఛన్ల మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన 174 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సంబంధించి అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వం పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గత పది రోజులుగా భారీ వర్షాలు, వరదలు కారణంగా అర్జీల పరిష్కారాల ప్రగతిని సమీక్ష నిర్వహించలేదన్నారు. ఈ నెల 28, శనివారం అర్జీల పరిష్కారంపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారం, సన్నద్ధతో సమావేశాని హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో స్వచ్ఛభారత్ ర్యాలీ..

ఏలేశ్వరం,మేజర్న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలని నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అన్నారు. మంగళవారం స్వచ్ భారత్‌లో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నుంచి బాలాజీ చౌక్ వరకు రాలి నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ ప్రోగ్రాం నందు స్వచ్ఛభారత్ యొక్క ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు మరియు ప్రజా ప్రతినిధులు డాక్టర్ విజయబాబు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ శంకర్, బిజెపి నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యాలయం సిబ్బంది సచివాలయం సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం

కాకినాడ, మేజర్ న్యూస్ : హిందూ సనాతన ధర్మం ప్రకారం దివ్య వడ్రంగిగా విరాట్ విశ్వకర్మ మొట్టమొదటి వ్యక్తిగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తిని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి కొండబాబు హాజరై, శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలో వేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా దైవిక వాస్తుశిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజును రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూ సనాతన ధర్మం ప్రకారం దివ్య వడ్రంగిగా విరాట్ విశ్వకర్మ మొట్టమొదటి వ్యక్తిగా గుర్తింపు పొందినట్లు ఆయన కొనియాడారు. వెనుకబడిన వర్గాల ప్రజలు విశ్వకర్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ జాతీయ నాయకులు, స్వతంత్ర సమరయోధుల జయంతి కార్యక్రమాలు మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారకంగా నిర్వహించడం గొప్ప శుభ పరిణామం అని అన్నారు. బలహీన వర్గాలను బలవంతులుగా చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, తమ ప్రభుత్వం హయాంలోనే కులవృత్తులకు గుర్తింపు తీసుకువచ్చిందని ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎం.లల్లి, కాకినాడ పెద్దాపురం అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారులు ముత్యాల సుబ్బారావు, ఎన్.రాజేశ్వరి, వెనకబడిన తరగతులు సంక్షేమ వసతి గృహాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామ పంచాయతీ పరిధిలో గల గొల్లగట్ట గ్రామం వినాయక చవితి సందర్భంగా వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గొల్లగట్ట గ్రామనికి విగ్రహం దాత తెల్లం బాలకృష్ణ, కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కోవాసి అందయ్య, కోవాసి సరోజిని, కోవాసి జెస్సీ మీర, గోళ్ళగట్ట కమిటీ సభ్యులు గుండి రాము, సిత్త లక్ష్మి (సర్పంచ్), గుండి ప్రసాద్, రమణ, గుండి వెంకన్న, గుండి బాలకృష్ణ,గుండి లక్ష్మణ్, గుండి శ్రీనివాస్, కోడిశెట్టి వెంకన్న బాబు, తెల్లం పరమేష, సీసం రవి, సీసం వెంకటేష్, ఇర్ప అన్నపూర్ణ పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి వినతి

– మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే శిరీష దేవి

రంపచోడవరం,మేజర్న్యూస్ : పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపుకు గురవుతున్న ముంపు గ్రామాల ప్రజలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కలిసి విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరులు శాఖ అభివృద్ధి మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి, రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని ప్రధాన సమస్యలు వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో భూమి అధికంగా ఉందని, ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని, గత ప్రభుత్వం తొలగించిన రేషన్ కార్డులను, పింఛన్లను తిరిగి పునరుద్ధరించాలని కోరడం జరిగింది.ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో విలీన నాలుగు మండలాలు చింతూరు, కూనవరం, విఆర్‌పురం, ఎటపాక ప్రజలు పడుతున్న కష్టాలు లోకేష్‌కు వివరించి,వారికి ప్యాకేజీ ఇప్పించి, పునరావాసం కల్పించాలని కోరడం జరిగింది. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గంలో పలు ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉన్నందున ఖాళీలను భర్తీ చేయాలని కోరడం జరిగింది. ఆయా సమస్యలపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు.

పేరు మార్పు

యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా సీపాని జోత్స్న మాధురి D/o ఎస్.గోపి అను నేను పేరు మార్చుకున్నాను. నా ఆధార్ నెంబరు 5491 2942 0036. ఇకపై నా పేరు సీపాని ఇషాగా పిలువబడతాను.

సీపాని ఇషా, D/o ఎస్.గోపి
7-44, నిమ్మలపేట, కెనాల్ ఎదురుగా, వుండి,
వుండి మండలం, పశ్చిమ గోదావరి - 534 199

బీజేపీ ఆధ్వర్యంలో మోడీ పుట్టినరోజు వేడుకలు

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరం మూడు రోడ్ల కూడలిలో బీజేపీ మండల అధ్యక్షుడు యర్రంశెట్టి సాయిబాబు ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి గోపాల కృష్ణ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ఎన్డీఏ నాయకులకు, కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వాసంశెట్టి కుమార్, సాదనాల శ్రీ వెంకట సత్యనారాయణ, చీకురుపల్లి శ్రీనివాసరావు, చంటిబాబు, తాటికాయల శ్రీనివాసరావు, వెంకటేష్, కర్రి బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అమలాపురం, మేజర్ న్యూస్ : రావులచెరువు 30వ వార్డులో జరిగిన గ్యాస్ సిలెండర్ ప్రేలుడు ప్రమాదానికి గురైన గొవ్వాల నాగేశ్వరరావు కుటుంబానికి వాసంశెట్టి జగదీష్ ఆధ్వర్యంలో ఉప్పలగుప్తం మండలం శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ అధ్యక్షులు విత్తనాల సత్యనారాయణ, కోనసీమ జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు, బొంతు మోహనరావు,

గుత్తుల సూర్య, మట్టపర్తి సుబ్రహ్మణ్యం, రాయుడు నాగేశ్వరరావు, విత్తనాల మాణిభూషణ్ మరియు సంఘ సభ్యులు 15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.

సభ్యుల భద్రతకు ప్రాధాన్యత - రాజా

కాకినాడ,మేజర్న్యూస్ : సంఘములో సభ్యులుగా కొనసాగుతున్నవారి భద్రతకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎ.వి.ఎస్.రాజా ప్రకటించారు. లైసెన్సడ్ సర్వేయర్స్ ఇంజనీర్స్ ఆర్కిటెక్ట్స్ అసోషియేషన్ (లెస్సాక్) మరియు వెల్ఫేర్ అసోషియేషన్ అఫ్ లైసెన్సడ్ టెక్నికల్ పర్సనల్ ఆఫ్ అంధ్రప్రదేశ్ (వాల్టప్)కాకినాడశాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ కొత్త కమిటీ రెండు సంవత్సరాలపాటు కొనసాగుతుంది. సభ్యులను ఉద్దేశించి నూతన అధ్యక్షులు రాజా మాట్లాడులూ ప్రతి ఒక్క సభ్యునికి జీవిత బీమా ద్వారా భద్రత కల్పించాలన్న ఆలోచనతో ఈ సంవత్సరం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. సభ్యుల సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేయడం జరుగుతుందన్నారు .సభ్యులు ఎదుర్కొంటున్న వృత్తి పరమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామ, నగర, పట్టణ అభివృద్ధి విషయంలో ప్రణాళికాబద్ధంగా కొనసాగేందుకు పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వానికి అందించాలన్నదే తమ సంఘ ప్రధాన ఆశయమన్నారు. వృత్తిపరమైన బాధ్యతను నిర్వహిస్తూ కొత్తగా విస్తరించబడుతున్న ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రభుత్వానికి సూచనలను ఎప్పటికప్పుడు అందించదలి చామని దాని ద్వారా ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు మరియు ప్రభుత్వానికి చూడదలిచామన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విధి నిర్వహిస్తూ ప్రజలకు వారధిగా పనిచేయాలన్నదే తమలక్ష్యమన్నారు. నిర్మాణరంగంలోనూ మరియు వాటికి సంబంధించిన రంగాలను సమన్వయం చేసుకుంటూ ఆధునిక సాంకేతికపరమైన విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రజలకు మేలు చేయాలన్నదే ఆశయమన్నారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ అసోసియేషన్కుసొంతభవనాన్ని ఏర్పాటు చేయాలన్నది తమందరి ఏకాభిప్రాయమని అందుకు సంఘటిత కృషితో సాధించాలన్నదే తన ఆశయమని చెప్పారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాల్టప్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాంబాబు మాట్లాడుతూ కాకినాడ సంఘం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందని వాటిని రాష్ట్రవ్యాప్త అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలను పొందగలమన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పరంగా అనేక కార్యక్రమాలను తమ సభ్యులు నిర్వహిస్తున్నప్పటికీ అందరిని ఏకతాటిపై తీసుకురావడమే కాక వారి యోగక్షేమాలు కూడా ఆలోచించవలసిన బాధ్యత రాష్ట్ర కమిటీపై ఉందన్నారు. అన్ని ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న వారందరికి కొత్తగా వస్తున్నటెక్నాలజీని అందించేందుకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించ దలిచామన్నారు. రాష్ట్ర కమిటీ ముఖ్య సలహాదారులు కె.విజయకృష్ణ మాట్లాడుతూ ప్రతీ రెండు సంవత్సరాలకొకసారి కార్యవర్గం ఎన్నుకొవడం జరుగుతుందన్నారు. సమాజిక సేవా కార్యక్రమాలలోనే పాల్గొంటూ వృత్తిని నిర్వహిస్తున్నారని చెప్పారు. అన్నిప్రాంతాల వారికి తమ సేవలు ఎప్పుడూ అవసరవుంటుందని, ఎప్పటికప్పుడు వాటిని అందిచడంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని సూచించారు.కమిటీ నూతన చైర్మన్ గా సూరాడ దుర్గా ప్రసాద్, అధ్యక్షులుగా ఎ.వి.ఎస్.రాజా, ఉపాధ్యక్షులుగా ఎమ్.శ్రీహరి, దేవత శేఖర్, ప్రధాన కార్యదర్శిగా గొర్తిరాము, సంయుక్త కార్యదర్శిగా ఎమ్.శ్రీను, కోశాధికారిగా ఎమ్.సురేష్, కార్యకర్గ సభ్యులుగా కె.బి.జి.సింగ్, టి.శైల, టి.సత్యవాణి, అడ్వయిజరీ కమిటీ సభ్యులుగా కె.విజయ కుమార్, ఎస్.రాంబాబు ఎన్నుకైన వారిలో వున్నారు. నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

ప్రముఖుల భాగస్వామ్యంతో చేయూత సేవలు -డాక్టర్ రవి

కాకినాడ, మేజర్ న్యూస్ : చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 12 రకాల సేవలకు ప్రత్యేక కమిటీలను నియమిస్తున్నట్లు చేయూత వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొండి రవి తెలిపారు. రోటరీ చేయూత భవన్‌లో జరిగిన సంస్థ కార్యవర్గ సమావేశంలో డాక్టర్ రవి మాట్లాడుతూ ఇటీవల చేయూత సప్తమ వార్షికోత్సవ వేడుకలు అందరు సహకారంతో ఘనంగా నిర్వహించబడిందని ఇక నుండి ప్రముఖులను భాగస్వామ్యం చేస్తూ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. గత ఆరు సంవత్సరాల కాలంలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను సుమారు 8 కోట్ల 60 లక్షలరూపాయలు విలువచేసే సేవా కార్యక్రమాలను సమాజానికి అందించడం జరిగిందని ఆయన వివరించారు. 12విభిన్న అంశాలతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మరింతగా పటిష్టంగా సమాజానికి చేరే విధంగా కమిటీలకు చైర్మన్‌లను నియమిస్తున్నట్లు త్వరలో వారందరితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వివరాలను వెల్లడించదలిచామని చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తమ సంస్థకు సుమారు 2,500 మంది సభ్యులతో అనేక కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల సప్తమ వార్షికోత్సవ వేడుకలలో అద్భుతంగా నృత్య ప్రదర్శన నిర్వహించి అందరినీ మైమరిపించే విధంగా ఆనందింపజేసిన శ్రీసూర్య నృత్య నికేతన్ సంస్థ వ్యవస్థాపకులు ఎమ్.మహాలక్ష్మిని సంస్థ మహిళా కమిటీ చైర్ పర్సన్ సురభి శారద చేతులమీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపకం చేశారు. సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ శిక్షణ ఇవ్వడానికి మరియు ప్రదర్శన కూడా ఇవ్వడానికి తాము సుముఖంగా ఉన్నామని తెలిపారు. సంస్థ చేస్తున్న సేవలను స్వయంగా వీక్షించాలన్న తపనతో రావడం జరిగిందని అయితే సన్మానం చేయడం కొంచెం ఇబ్బంది కలిగించిందని అన్నారు, సన్మానాలకు తాను దూరమని వివరించారు. కార్యక్రమంలో చేయూత కార్యదర్శి జాతీయ నంది అవార్డు గ్రహీత యం.ఏ.అలీమ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

శ్రీరామ్ నగర్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో 3000 మందికి మహా అన్నదానం

- హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీరామ్ నగర్ లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపానికి జి స్నేహలత విగ్రహాన్ని అందించగా నవరాత్రులు విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించడంతోపాటు విగ్నేశ్వర యాగం కూడా చేయడం జరిగింది. మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా 3000 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ హాజరై విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 18వ తేదీ బుధవారం వైభవంగా నిమజ్జనోత్సవం కూడా జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. లడ్డు వేలంపాటలో 5 లడ్డూలను 18 వేల రూపాయలకు చేజిక్కించుకున్న భక్తులు ఈ అన్నదాన కార్యక్రమానికి శ్రీ సాయి గేమింగ్ వారు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పిలా మహేష్, మారిసెట్టి రాధా, బొండాడ రాజేష్, గెడ్డమూరి బాబ్జి, జీను సత్తిబాబు, బోండా శ్రీనివాస్, పిలా మణికంఠ, జగదీష్ కమిటీ సభ్యులు గట్టేటి రాజు, బొడ్డు రాజు, కోసూరి మని, మిట్టు శ్రీరామ్ నగర్ గణేష్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం

- ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం,మేజర్న్యూస్: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం, సమాజం ఏర్పడుతుందని, మన చుట్టూ ఉండే పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. మంగళవారం పెద్దాపురం పురపాలక సంఘ ఆధ్వర్యంలో మున్సిపల్ సెంటర్‌లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. అనంతరం స్వచ్ఛత హీ సేవ ప్రతిజ్ఞ నిర్వహించి, ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరి బాబురాజు, కమీషనర్ కె.వి.పద్మావతి, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, మహారాణి సత్రం మాజీ ఛైర్మన్ తూతిక రాజు, టిడిపి నాయకులు కర్రి వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 11 అర్జీలు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : మంగళవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 11 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఏఓ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైధిలి, ఎ.ఎస్.డబ్లూ.ఓ వాణి, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజనల్ సర్వేయర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, దయానందరాజు, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ భవనాలపై కలెక్టర్‌కి ఫిర్యాదు

- శ్రీపాదుని ఆలయం చుట్టూ భారీ భవంతుల నిర్మాణం

- జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన సిపిఐ నాయకులు రామకృష్ణ

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం పట్టణ పరిధిలో మరియు శ్రీపాద వల్లభుని ఆలయం చుట్టూ ఎటువంటి అనుమతులు లేకుండా... నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలపై స్థానిక సిపిఐ నాయకులు రామకృష్ణ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఆటో కూడా సరిగా వెళ్లలేని ఇరుకు సందులలో జి ప్లస్ 2 ని మించిన అయిదారు అంతస్తుల భవనాలు ఏ విధంగా నిర్మించారని, వాటికి లభించిన అనుమతులు ఏమిటని, నివాస గృహాల మధ్య కమర్షియల్ బిల్డింగ్లు ఏ విధంగా నిర్మించారని, వాటికి లభించిన విద్యుత్ సరఫరా అనుమతులు, ఫైర్ సేఫ్టీ అనుమతులు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... ఇరుకు సందులలో ఐదు నుండి ఆరు అంతస్తుల వరకు భారీ భవనాలు నిర్మించారని, ఎటువంటి జరగరాని అగ్ని ప్రమాదం లాంటివి జరిగితే కనీసం ఫైర్ ఇంజన్ కూడా వెళ్లలేని స్థితిలో ఇరుకు వీధులు ఉన్నాయని, పట్టణ పరిధిలో జి ప్లస్ టు ని మించి భారీ భవనాలు నిర్మించేటప్పుడు నేల స్థితిగతులను పరీక్షించకుండా... భారీ భవనాలు నిర్మించడం వలన అవి ప్రక్క భవనాలపై వాలిపోతున్నాయని, తద్వారా ప్రాణ మరియు ఆస్తి నష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని, శ్రీ పాద వల్లభుని ఆలయం చుట్టూ... నివాస గృహాలను కమర్షియల్ గృహాలుగా మార్చివేశారని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇటువంటి భవనాలకు అనుమతులు ఏవిధంగా లభించాయో... జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేయాలని కోరారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

- సహకారం అందించిన ఉప్పలపాటి సత్తిరాజు

- వైద్య సేవలు అందించిన విష్ణు దంత వైద్య కళాశాల డాక్టర్లు

- శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామంలో సెప్టెంబర్ 17వ తేదీ మంగళవారం పెరవలి మండలం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భీమవరం విష్ణు దంత వైద్య కళాశాల సిబ్బందిచే నిర్వహించబడిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సేవలు అందించడానికి పెరవలి మండలం లైన్స్ క్లబ్ గత 15 ఏళ్లుగా కృషి చేస్తుందని ఎక్కడ అవసరం ఉంటే అక్కడ పెరవలి మండలం లైన్స్ క్లబ్ వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కళ్ళు దంతాలు విషయంలో అశ్రద్ధ వహిస్తూ ఉంటారని అందుచేతనే పెరవలి మండలం లైన్స్ క్లబ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు దంత వైద్య శిబిరాలు ఎక్కువగా నిర్వహిస్తున్నామని అన్నారు. భీమవరం విష్ణు దంత వైద్య కళాశాల వారు ఉచిత దంత వైద్య శిబిరాల నిర్వహణలో తమ లైన్స్ క్లబ్ కు చక్కటి సహకారం అందిస్తున్నారని వారి సిబ్బందిని వైద్యులను ఆయనఅభినందించారు. ఈ శిబిరం నిర్వహణకు సహకరించిన పెరవలి మండలం లైన్స్ క్లబ్ నెంబర్ ఉప్పలపాటి సత్తిరాజును ఆయన అభినందించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 150 మంది ప్రజలకు వైద్య సేవలు అందించినట్లు విష్ణు దంత వైద్య కళాశాలకు చెందిన దంత వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య అన్నారు. ఈ శిబిరంలో చికిత్స చేయడానికి కుదరని కొద్ది మందిని తమ విష్ణు దంత వైద్యశాలకు రమ్మనమని చెప్పామని వారు ఇక్కడ రాయించుకున్న స్లిప్పు తీసుకుని వస్తే తమ వైద్యశాలలో ఉచిత సేవలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోలా సీతారాముడు పెరవలి మండలం లైన్స్ క్లబ్ మెంబర్లు ఉప్పలపాటి సత్తిరాజు, సలాది ఉదయభాస్కరరావులతో పాటు ఉసులుమర్రు గ్రామస్తులు పడాల శ్రీనివాస్, జాస్తి ప్రకాషరావు, కరుటూరి వెంకటేశ్వరరావు, కొట్టు నాగశక్తి రాజు, సుంకవల్లి దిలీప్, కొత్తూరు వీర్రాజు, పుల్ల ఆదిశేఖర్, చక్రి, కరుటూరి కృష్ణారావు, మద్దుకూరి నాగేంద్ర, ఆకుల గణపతి, మల్లు వెంకట రమేష్, చౌడపనీడి సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

'కవిశేఖర' నీలం శ్రీనివాస్‌కు ఘన సన్మానం

- ముఖ్య అతిధులుగా పాల్గొన్న భజన కళాకారులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో ఈ నెల 7వ తేది నుండి 16వ తేది వరకు శ్రీ విజయ గణపతి 4వ నవరాత్రి మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా కుర్రా నాగేశ్వరరావు (బుజ్జి) సౌజన్యంతో గ్రామ ఉప సర్పంచ్ జోకా నానాజి ఆధ్వర్యంలో ఎలిశెట్టి కామరాజు, పంచాది రామకృష్ణ, ఇనుగంటి రామకృష్ణల పర్యవేక్షణలో సీనియర్, జూనియర్ మహిళా భజన పోటీలు అత్యంత వైభవంగా కొనసాగాయి.

దీనిని పురస్కరించుకుని ఈ భజన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పెద్దాపురం పట్టణానికి చెందిన ప్రముఖ హార్మోనియం విద్యాంసులు, గాయకులు, రచయిత నీలం శ్రీనివాస్ వ్యవహించి, తన నైపుణ్యంతో విజేతలను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ విజయ గణపతి 4వ నవరాత్రి మహోత్సవాల నిర్వాహకులు, కాండ్రకోట గ్రామ భజన సమాజ సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ నాయకుల ప్రాధ్యలంతో నీలం శ్రీనివాస్‌ను కవిశేఖర బిరుదుతో అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోకా సీతబాబు, శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు, ఎలిశెట్టి పెద వెంకటేశ్వరరావు, పోసిన రామకృష్ణ, ఘంటా రామస్వామి, మాజీ సర్పంచ్ బచ్చు సత్యనారాయణ, శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారల సంఘం కార్యదర్శి గడపా శివబాబు, వీరయ్య చౌదరి, నెహ్రూ, దుర్గాడ రామారావు, కరెడ్ల వెంకటరమణ, కోట శ్రీనివాసరావు, సూర్యచక్రం, బండారు మంగబాబు, పోతిరెడ్డి బుజ్జి, కురుమెళ్ళ దొరబాబు, నరేంద్రపట్నం పెద్దకాపు, నీలం సుబ్బారావు, దారపురెడ్డి సత్యనారాయణ, యండవిల్లి వాసు, దారపురెడ్డి కృష్ణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి భజన సమాజం సభ్యులు మొదలగువారు నీలం శ్రీనివాస్‌ను దుశ్శాలువలు,పూలమాలలతో సత్కరించిన వారిలో ఉన్నారు.ఈసందర్భంగా సన్మానగ్రహీత నీలంశ్రీనివాస్ మాట్లాడుతూ విజయగణపతి ఆలయ కమిటి సభ్యులకు, తోటి భజన కళాకారులకు, తోటి రచయితలకు, ఇంతటి ఘన సత్కారం తనకు చేసినందుకు ఎంతో రుణపడి ఉంటానని, ఈ బిరుదు తనకు ఎంతో గౌరవ బాధ్యతలు పెరిగాయాని, ఆనంద బాష్పలతో ప్రతీ ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ గృహ ప్రవేశ మహోత్సవాలు

పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్ళు నిర్మించుకునే లబ్దిదారులకు మంగళవారం ఎమ్మెల్యే చినరాజప్ప చేతుల మీదుగా తాళం చెవులు అందజేసి గృహప్రవేశ మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి సొంత ఇల్లు కలిగి ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. హౌసింగ్ పిడి ఎన్.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని, కావున అర్హులైన ప్రతీ ఒక్కరూ గృహ నిర్మాణాలు చేపట్టాలని ఆయన తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), బిజెపి నాయకులు విత్తనాల వెంకట రమణ, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇఇ కె.వి.ఆర్.గుప్తా, డిఇ వి.శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సింగన అరవింద్ కుమార్, ఏఇ ఐ.వి.వి.సురేష్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు డి.వి.ఎస్.శ్రీరాములు, ఎన్.ఈశ్వరుడు, జి.లక్ష్మణ్, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పట్టణ పరిధిలో గల అర్బన్ లేఅవుట్‌ల హౌసింగ్ ఏఇ వి.వి.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు.

ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీలో పాల్గొన్న డిప్యూటీ డిఎం & హెచ్ఓ డా.సరిత

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా డిప్యూటి డిఎం & హెచ్ డా.సరిత మంగళవారం పెద్దాపురం డివిజన్ పరిధిలోని పలు పిహెచ్‌సిలు, పాఠశాలలు ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాత్రలు పంపిణీ చేసి, కార్యక్రమంను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, 1 నుంచి 19 ఏళ్ళ వయసున్న ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఈ మాత్రలు తీసుకోవాలని, దీనివలన నులుపురుగుల నివారణ జరిగి, రక్తహీనత దూరం అవుతుందని, ఆమె తెలిపారు. మాత్రల పంపిణీకి సంబంధించి ఆయా పిహెచ్‌సి వైద్యులకు, వైద్య సిబ్బందికి, ఎఎన్ఎంలకు, ఆశా వర్కర్లకు ఆమె పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ

రామచంద్రపురం,మేజర్న్యూస్ : జాతీయ నులు పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం హసన్‌బాద గ్రామంలో అరోగ్యశాఖ సిబ్బంది ఎ.ఎన్.ఎం.వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు పాల్గొని ఆరోగ్యంగా ఉండేందుకు పాటించాల్సిన పలు అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అరోగ్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుందరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈనెల 20న పిఠాపురంలో జాబ్ మేళా

పిఠాపురం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యములో పిఠాపురం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ నందు సెప్టెంబర్ 20 న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డి. హరి శేషు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సుమారు 700 మందికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, యువతి యువకులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో బ్యాంక్ ఆఫ్ బరోడా, కినరా క్యాపిటల్స్, ఎస్బిఐ కార్డ్స్, అమెజాన్, 2) బి ఎఫ్ ఐ ఎల్, 3) డెక్కన్ ఫైన్ ఇండియా కెమికల్స్ లిమిటెడ్ 4) ఎస్ కే సేఫ్టీ వింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి సంస్థలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయన్నారు.అర్హత:- 10 వ తరగతి, ఇంటర్, ఎనీ డిగ్రీ, జీతము:10,000 - 22,000 వరకు ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 86399 51441, 99491 56583 సంప్రదించాలని కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువత యువకులు బయో డాటా, ఆధార్ మరియు ఐ.డి అండ్ అడ్రెస్ ప్రూఫ్, విద్యార్హత సర్టిఫికెట్స్ తో రావాలని సూచించారు.

జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించిన మాజీ మంత్రి కారుమూరి

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి గ్రామానికి చెందిన జక్కం శెట్టి సత్య రాజేంద్రప్రసాద్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న సంగతి తెలిసి సెప్టెంబర్ 17వ తేదీ మంగళవారం విజయవాడలోని పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజేంద్ర ప్రసాద్ ను రాష్ట్ర మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ కు అందిస్తున్న వైద్య సేవలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం జక్కంశెట్టి సత్య రాజేంద్రప్రసాద్ తణుకు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకుడిగా కొనసాగుతున్నారు.

భవిత కేంద్రం నందు ఫిజియోథెరపి సేవలు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మా గాంధి మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో సమగ్ర శిక్షా ద్వారా నడపబడుతున్న భవిత కేంద్రం నందు మంగళవారం భవిత, సహిత ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫిజియోథెరపి సేవలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన తెలుపుతూ ఫిజియోథెరపి కేంద్రంలో ప్రతీ మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించబడుతుందని భవిత పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని భవిత ఉపాధ్యాయులు తెలిపారు. మండలంలోని శారీరక వైకల్యం, మెదడు పక్షవాతం గల దివ్యాంగ పిల్లలకు ఈ భవిత కేంద్రంలో ప్రతీ మంగళవారం జరిగే ఫిజియోథెరపి సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలనిన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు బి.ఆనందరావు, ఫిజియోథెరపిస్ట్ వి.అపర్ణ, భవిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవర కాంప్లెక్స్ ఎత్తివేత రద్దు

- నాయకుల నిరసన

సామర్లకోట,మేజర్న్యూస్: సామర్లకోట మండలం నవర కాంప్లెక్స్‌ను ఉండూరు కాంప్లెక్స్‌లో కలిపేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ గ్రామ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా నవర కాంప్లెక్స్ విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతుందగా దానిని ఎత్తివేస్తూ అధికారులు నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ఇక్కడ దాతలు ఇచ్చిన స్థలంలో పాఠశాల నిర్మాణం జరగగా ఈ నిర్ణయంతో ప్రాధాన్యత పోతుందన్నారు. ఈ విషయంలో పాఠశాల హెచ్ ఎం, ఎంఈవో వ్యక్తిగత ప్రయోజనాలను పొందేందుకు ఇలా తమ కాంప్లెక్స్ ను ఉండూరుకు మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. యధావిధిగా తమ కాంప్లెక్స్‌ను కొనసాగించాలని లేదంటే ఊరుకునేది లేదని నాయకులు హెచ్చరించారు. వారు పాఠశాల వద్ద నిరసన తెలుపుతూ నినాదాలిచ్చారు. ఈ ఆందోళనలో గ్రామానికి చెందిన నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్‌ను పరామర్శించిన మంత్రి సుభాష్

రామచంద్రపురం,మేజర్న్యూస్ : కే.గంగవరం మండలం సుందరపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ఇటీవల కాలంలో గ్యాస్ లీకై ప్రమాణ ప్రమాదానికి గురైన సంఘటనలో తీవ్రంగా గాయపడి రామచంద్రపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వీరవేణిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించి వారికి మానసిక,ఆర్థిక, మరియు వైద్య సహాయం అందేలా కృషి జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రవీణ్, సిబ్బంది మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్‌కి టౌన్‌హాల్‌చే రూ.5 లక్షల విరాళం

- ఎమ్మెల్యే వనమాడికి చెక్ అందజేత

కాకినాడ, మేజర్ న్యూస్ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కి కాకినాడ లిటరరీ అసోషియేషన్ (టౌన్ హాల్) కమిటీ రూ.అయిదు లక్షలు చెక్కును విరాళంగా ఇచ్చినట్లు కార్యదర్శి పాబోలు చిన్న పున్నయ్య తెలిపారు. కాకినాడ నగర శాసనసభ్యులు వనమాడి కొండబాబుకు ఈ మేర చెక్కును మంగళవారం సాయంత్రం స్థానిక జగన్నాధపురంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహణలో టౌన్ హాల్ తన బాధ్యతను ఎప్పుడు విస్మరించలేదన్నారు. వరదల సమయంలో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవాలన్న ఆశయంతో రూ.5 లక్షలు విరాళం అందచేయడం పట్ల అభినందించారు. మానవతా దృక్పథంతో కమిటీ సభ్యులు విరాళం అందించేందుకు అందరి సేవను కొనియాడుతూ ఇటువంటి విపత్కర సమయాలలో ప్రతి ఒక్కరు సేవలు అందించాలని ఎమ్మెల్యే కొండబాబు కోరారు. ధన రూపేనా వస్తు రూపేనా ఎవరికి తోచింది వాళ్ళందించి బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆయన చెప్పారు. టౌన్ హాల్ కమిటీ అధ్యక్షులు నానాజీ మాట్లాడుతూ విజయవాడలో వరద విషాదం అందరిని కలచి వేసిందని తమ వంతు సహాయంగా ఐదు లక్షలు ఆర్థిక సహకారాన్ని అందజేశామని చెప్పారు. తాము ఇప్పటికే వ్యక్తిగతంగా పలు సంఘాల ద్వారా విజయవాడ వరద బాధితులకు సేవా కార్యక్రమాలద్వారా సహకారం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ వి.వి. సుబ్రహ్మణ్యం మాస్టార్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో టౌన్ హాల్ ఎప్పుడు ముందుంటారన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోలి రఘునాథ్, జాయింట్ సెక్రటరీ వి.వి. సుబ్రహ్మణ్యం (మాస్టారు), ట్రెజరర్ రవిరాజు, కమిటి సభ్యులు బచ్చు శేఖర్, నెక్కంటి శ్రీనివాస్, పెద్దిరెడ్డి సతీష్‌లు ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావుకు చెక్కును అందచేసినవారిలో ఉన్నారు.

పవన్ కళ్యాణ్ బాబు... నువ్వే దిక్కు...

- నా పొలం, ఇల్లు లాక్కుని బయటకు గెంటేశారు
- కత్తులతో బెదిరించి ఊరి నుంచి తరిమేసారని వృద్ధురాలి ఆవేదన
- పవన్ కళ్యాణ్ తనను కాపాడాలని వినతి

పిఠాపురం, మేజర్ న్యూస్ : పవన్ కళ్యాణ్ బాబు నువ్వే కాపాడాలి అంటూ.. పిఠాపురం మండలం మల్లం గ్రామానికి చెందిన కుంపట్ల మణిరత్నం అనే వృద్ధురాలు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ... పిఠాపురం మండలం మల్లం గ్రామానికి చెందిన కుంపట్ల మణిరత్నం తన భర్త కుంపట్ల పాపారావు మృతి చెందడంతో వారికి చెందిన 11 ఎకరాల 11 సెంట్లు పంట పొలం, ఆక్రమణకు గురయ్యాయని, అదేవిధంగా మల్లం గ్రామంలో నివాస స్థలం, నివాసం కూడా తన బావ కుటుంబ సభ్యులు ఆక్రమించుకున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త కుంపట్ల పాపారావు మరణానంతరం భార్య అయిన తనకు రావాల్సిన ఆస్తిని తాను వృద్ధురాలు కావడంతో కత్తులతో బెదిరించి రాత్రికి రాత్రే ఊరు నుండి బయటికి పంపిచేసారని బోరున విలపించారు. గత పది సంవత్సరాలుగా పొలంలో పండిన పంటను సైతం అనుభవిస్తున్న తన బావ చల్లారావు కుటుంబీకులని, ఈ ఆక్రమ దారులకి వరుసకు దూరపు బంధువు అయిన పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ అండదండలతో ఈ అక్రమానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎప్పటికప్పుడు అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తినడానికి తిండి లేదని, కనీసం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మందులు కూడా లేవని బోరున విలపించారు. పవన్ బాబు నువ్వే దిక్కని, నాకు న్యాయం చేయాలనీ వృద్ధురాలు కన్నీళ్ళతో వేడుకుంటున్నారు.

ఉసులుమర్రు ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

- ప్రధానోపాధ్యాయుడు లేకపోవడం పట్ల ఆరా తీసిన ఎమ్మెల్సీ
- కాంప్లెక్స్ ప్రోగ్రాం విధివిధానాలపై ఆరా

పెరవలి, మేజర్ న్యూస్ : స్కూలు పని దినాల్లో కాంప్లెక్స్ పేరుతో ఉపాధ్యాయులు స్కూలు ను స్కూలు పిల్లలను వదిలి వెళ్ళవలసివస్తుందని ఈ విధానంపై ప్రభుత్వ పెద్దలు ఉపాధ్యాయ సంఘాలు అందరూ సమీక్ష చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. వివరాల్లోకి వెళితేతూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సెప్టెంబర్ 17వ తేదీ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసిన శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ కు స్కూలులో ప్రధానోపాధ్యాయుడు లేకపోవడంతో స్కూల్లో ఉన్న ఏకైక ఉపాధ్యాయురాలని వివరాలు అడుగగా ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ కు వెళ్లారని సమాధానం ఇచ్చారు. దీనిపై పెరవలి మండల విద్యాశాఖ అధికారి స్వరూపును ఫోన్లో కాంప్లెక్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అసలే కొన్ని స్కూల్లో సింగల్ఉపాధ్యాయుడు కొన్ని స్కూల్లో ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటున్నారని ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్నప్పుడు స్కూలు పని దినాల్లో కాంప్లెక్స్ కు వెళ్లిన నష్టం లేదు కానీ ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నప్పుడు స్కూలు పని దినాల్లో కాంప్లెక్స్ ను నిర్వహించడంపై ప్రభుత్వ పెద్దలు ఉపాధ్యాయ సంఘాలు ఆలోచించాలని ఆయన అన్నారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారి స్వరూప్ సమాధానం ఇస్తూ కాంప్లెక్స్ అనేది రాష్ట్రస్థాయి ప్రోగ్రాం అని దాని ప్రకారం వెళ్లారని బదులిచ్చారు. ఏకోపాధ్యాయ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం లో పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించిన తర్వాత మాత్రమే ఆ ఉపాధ్యాయులు కాంప్లెక్స్ కు రావాలని మిగతా స్కూల్ల లోని ఉపాధ్యాయులు కాంప్లెక్స్ కు తప్పనిసరిగా హాజరు అవ్వాలని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. తదుపరి స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకుని వారికి బాత్రూంలు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉసులుమర్రు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

టిడిపి ఇన్చార్జిల సమావేశానికి హాజరైన బాబి

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం జనసేన, బిజెపి లకు కేటాయించిన 31 అసెంబ్లీ స్థానాల టిడిపి ఇన్చార్జిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ రూరల్ నియోజవర్గం తరపున మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబీలు హాజరయ్యారు. వాస్తవానికి బాబి కాపు సామాజికవర్గానికి చెందినవారు కావడంతో ఆయనకి నియోజకవర్గంలో పెద్దపీట వేయాలని ఇక్కడి నాయకులు కోరుతున్నారు. జనసేన నుంచి ఎమ్మెల్యేగా కాపు సామాజికవర్గంకు చెందిన పంతం నానాజీ గెలిచారు. ఇలాంటి నేపథ్యంలో ఇక్కడ బీసీలకు ఇస్తే రెండు వర్గాలుగా విడిపోయే అవకాశం ఉంది. దీంతో సమన్వయంతో ముందుకు వెళ్లడానికి టిడిపి నుంచి కూడా కాపు సామాజికవర్గానికి చెందినవారికే కీలక పదవి ఇవ్వాలంటూ కేడర్ బాబీకి అండగా నిలిచింది. సమావేశం అనంతరం ఆయన పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో సమావేశం అయ్యారు. కాకినాడ రూరల్‌లో పరిస్థితులు వివరించారు. గత కొంతకాలంగా కాకినాడ రూరల్ నియోజవర్గంలో ఒకరిపై మరొకరుగా కొందరు నేతలు పెట్టుకుంటున్న సోషల్ మీడియా పోస్టుల గురించి వివరించారు. అదేవిధంగా ఓ నాయకుడి కుమారుడు వైసీపీకి ప్రచారం చేసిన విషయం సమావేశంలో చర్చకు వచ్చింది. బాబి ఇప్పటివరకు చేస్తున్న కార్యక్రమాలను చంద్రబాబు, లోకేష్, పార్టీ అధ్యక్షుడులకు వివరించారు. గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయింది. దీంతో ఈ స్థానానికి బాబీ రేసులో ఉన్నారు. ఇదే విషయాన్ని ఆయన అధిష్టానంకు తెలియజేసినట్లు సమాచారం. పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడుకి బాబి అత్యంత సన్నిహితుడు. దీంతో ఆయన అండదండలు బాబీకి ఉన్నాయి. చంద్రబాబు, లోకేష్, పల్లా శ్రీనివాసులను కలిసిన బాబి తనకు సంతృప్తిగా ఉందని, అధిష్టానం తనను గుర్తించిందని హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి దుర్గేష్ జన్మదిన సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- ప్రారంభించిన ఎస్పై పి అప్పారావు, పిప్పర రవి

పెరవలి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గష్ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ మంగళవారం పెరవలి మండలంలో జనసేన పార్టీ మండలఅధ్యక్షులు పిప్పర రవి ఆధ్వర్యంలో స్థానిక దీపిక కన్వెన్షన్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని పెరవలి ఎస్.ఐపి. అప్పారావు ప్రారంభించారు.ఈ సందర్భం గా తమ అభిమాన నాయకుడు కందుల దుర్గేష్ మరెన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని , ఆయన బాగుండాలని పలు దేవాలయాలలో పూజలు చేయించారు.జనసైనికులు రక్త దానం చేసి దుర్గేష్ మీద అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవి మాట్లాడుతూ కందుల దుర్గేశ్ జన్మదినాన్ని రక్తదానం , మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలుతో చేశామన్నారు. తూ.గో జిల్లా జనసేన అధ్యక్షుడిగా కొనసాగుతూ ఈ రోజు రాష్ట్ర మంత్రి గా ఆయన సేవలు అందిస్తున్నారని తెలిపారు. బ్లడ్ డొనేట్ చేసిన జనసైనికులకు అభినందన పత్రాలను ఎస్. ఐ అప్పారావు అందించి వారిని సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శి తులా చినబాబు, పాలా వీరాస్వామి ,టీడీపి మండల అధ్యక్షుడు ఆతికాల శ్రీను, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెనుగుర్తి నాగరాజు, నందిప చక్రవర్తి, పొప్పొప్పు సూర్య నాగేశ్వరరావు, దేవరపు ఏడుకొండలు, కోటిపల్లి మురళీ కృష్ణ, సంగీత నాగు, అడ్డగర్ల సత్తిబాబు , షణ్ముఖ, సిచ్.మూర్తి , భాస్కర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛత మహోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, మేజర్న్యూస్ : సామర్లకోటలో స్వచ్ఛత మహోత్సవ ర్యాలీని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. మంగళవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ప్రధాన రహదారుల మీదుగా స్వచ్ఛత ప్రాధాన్యత వివరిస్తూ ర్యాలీ చేశారు. జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, కమిషనర్ శ్రీవిద్య, టౌన్ తెలుగుదేశం అధ్యక్షులు అడబాల కుమార్ స్వామి నేతలు కంటే జగదీష్ పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హీ సేవ'లో పాల్గొన్న 'ఆదిత్య' విద్యార్థినులు

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు చేపట్టిన మానవహారంలో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ 17 సెప్టెంబర్ 2024 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 'పరిశుభ్రతే సేవ అనే ప్రచారన్ని సాగించాలని గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ జాతికి పిలుపునిచ్చారు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు స్థానిక కొండయ్యపాలెం బ్రిడ్జ్ నందు నాలుగు రోడ్ల కూడలియందు నిర్వహించిన మానవహారంలో పాల్గొని ప్రతిజ్ఞ చేసినట్లు ఆయన తెలిపారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ జిల్లా మున్సిపల్ అధికారులు, కలెక్టరు, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తదితర అధికారులు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవ - 2024' కార్యక్రమంలో తమ విద్యార్థినులు నాల్గొని తమవంతు సేవను అందించి పల్లె మంచి పట్టణం వరకు స్వచ్ఛంగా ఉంచేలా చూస్తామని ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, యమ్.శ్రీనివాసరావు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

పెరవలి పిహెచ్‌సి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

పెరవలి, మేజర్ న్యూస్ : జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీమంగళవారం పెరవలి మండలం లో పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 13 సచివాలయం లలో స్కూల్స్, అంగన్వాడీ పిల్లలు ను 5528 మరియు స్కూల్ బయట 14 నుండి 19 సం వయస్సు గల వారు 56 మంది మొత్తం 5584 మంది ని ఆల్బండాజోలు 400 గ్రాముల మాత్రలు వేయటానికి అర్హులులైన పిల్లలను గుర్తించి అందులో మొదట విడతగా ఈరోజు న అన్ని స్కూల్స్ ఐటిఐలు ప్రైవేట్ స్కూల్స్ పిల్లలకు 5345 మంది పిల్లలుకు నులిపురుగుల నివారణకు ఆల్బండజోలు మాత్రలు వేసి 95% శాతం పిల్లలను లక్ష్యం పూర్తి చేసినట్లు పెరవలి వైద్యాధికారి డా విజయకుమార్ తెలియచేసారు. మిగిలిన పిల్లలను మాప్ అప్ రౌండ్ గా సెప్టెంబర్ 25 వ తేదీన మాత్రలు వేయటానికి ప్రణాళిక చేసినట్లు వైద్యాధికారి తెలియచేసారు. సెప్టెంబర్ 17వ తేదీ మంగళవారం నాడు జరిగిన కార్యక్రమంలో ఖండవల్లి గ్రామంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కార్పెర్ల సీతారామ ప్రసాద్, పెరవలి గ్రామంలో సర్పంచ్ శ్రీమతి గంగోలు సీతమ్మ జోసఫ్, ఎంపీటీసీ రాపాక ప్రమీల రాణి, స్థానిక నాయకులు బొడ్డు రామాంజనేయులు, సలాది శ్రీహరి, మానికిరెడ్డి మురళీ కృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలో, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం హెల్త్ సూపర్వైజర్లు ఉంగట రాజేష్ బాబు అత్తిలి రాణీల పర్యవేక్షణలో జరిగింది.

బిజెపి ఇన్చార్జి గోరకపూడి ఆధ్వర్యంలో ఘనంగా మోడీ జన్మదినోత్సవాలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 15 రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పెద్దాపురం, పిఠాపురం నియోజక వర్గాల ప్రధాని మోదీ జన్మదినోత్సవాల ప్రోగ్రాం ఇంచార్జ్ గొరకపూడి చిన్నయ్యదొర తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకుని పట్టణ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సామర్లకోట అన్నా క్యాంటీన్ వద్ద పేదలకు ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేసారు. పెద్దాపురం రోటరీ బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇదే క్రమంలో పెద్దాపురం మండలం జి.రాగంపేటలో ప్రధాని మోదీ పేదలకు అందించిన ఈ-శ్రమ్ కార్డుల (ఉచిత ఇన్సూరెన్స్) రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. పై కార్యక్రమాలలో ప్రధాని మోదీ జన్మదినోత్సవాల కార్యక్రమం పెద్దాపురం, పిఠాపురం నియోజ కవర్గాల ఇన్చార్జి గొరకపూడి చిన్నయ్య దొర ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నయ్యదొర మాట్లాడుతూ 19వ తేదీన రక్తదాన శిబిరం నిర్వహించడమే కాకుండా 15 రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.